క్లుప్తంగా

న్యాయవాది గోపినాథ్‌కు మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన న్యాయవాది వక్కవంతుల గోపినాథ్ తల్లి ఝాన్సీ గురువారం మరణించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలు ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట పలువురు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

పలువురి కుటుంబాలకు పరామర్శ

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన బి.నరేష్ కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాల్గవ వార్డుకు చెందిన నర్సింగ్ సత్యనారాయణ ప్రథమ వర్ధంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న పెనుయేలు సంస్థ నిర్వాహకులు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, మానసిక వికలాంగులకు గురువారం మండల కేంద్రానికి చెందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెనుయేలు సంస్థ అధ్యక్షుడు జె.సామ్యూల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ సంపాదనలోని కొంత మొత్తంతో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పెనుయేలు సంస్థ వ్యవస్థాపకుడు డా.జె.సుదర్శనం, కార్యదర్శి ఎం.రాజేష్, జె.ప్రవీణ్, జి.ప్రభాకర్, ఉష, భిక్షం, సైదులు, లూకా, సుధాకర్, వీణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

రైతు కూలీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



జూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు శశిధర్‌రెడ్డి తదితరులు

కోదాడ : రైతులు, రైతు కూలీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్‌ఎస్ నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో అడ్డా కూలీలకు జూట్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏర్నేని బాబు, బొలిశెట్టి నాగేంద్రబాబు, రాయపూడి వెంకటనారాయణ, గుండపనేని నాగేశ్వరరావు, తిపిరిశెట్టి రాజు, ఎస్కే మీరా, బూరెల కరుణాకర్, సుంకర నాగయ్య, కంచుకొమ్ముల శంకర్, కుక్కడపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష రుణమాఫీ చేయాలి

మఠంపల్లి: రాష్ట్రంలోని సుమారు 40లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.లక్ష పంట రుణాలను మాఫీచేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు వడ్డీల మీద వడ్డీలు చెల్లిస్తూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కృష్ణపట్టె ప్రాంతంలోని అటవీ భూములపై పోడుగొట్టుకుని 40ఏళ్లుగా సాగుచేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. శాగంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు ధరావత్ రవినాయక్, జిల్లాకమిటీ సభ్యులు పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు, నాయకులు రన్మియా, వెంకట్‌రెడ్డి, కోటయ్య, రాము పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యూఎస్‌పీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో కోదాడలో గురువారం నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేసి పీఆర్సీ కమిటీని నియమించాలన్నారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు భిక్షం, శ్రీనివాసరెడ్డి, నర్సయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్, పిచ్చయ్య, మోతీలాల్, సైదులు, బాబు, ఆంజనేయులు, కిషోర్‌బాబు, సుధాకర్ పాల్గొన్నారు.

ముసురు కాలం.. పరిశుభ్రత ముఖ్యం

- వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం
- ఇళ్ల పరిసరాల్లో నిల్వనీరు లేకుండా చూసుకోవాలంటున్న వైద్యసిబ్బంది
- స్వచ్ఛమైన నీటిని తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచన



కాపుగల్లులో రోడ్డు వెంట నిలిచిన వర్షపు నీరు

కోదాడరూరల్ : వర్షకాలం ప్రారంభమైంది. రోజుల తరబడి ముసురు పెడుతోంది. ఈ సీజన్‌లో పారిశుద్ధ్యం లోపిస్తే సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇంట్లో ఒక్కరికి జ్వరం వచ్చినా మిగిలిన వారికి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. వర్షకాలం సీజన్ వచ్చిందంటే చాలు కలరా, మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలు వైద్యశాలల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతుండటం చూస్తుంటాం. దీనికి కారణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడమే. కలుషితమైన నీటిని తాగడం, దోమలు, ఈగలు వ్యాప్తి చెందడంతోనే రోగాలు ప్రబలుతాయి. కావున తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధుల బారి నుంచి బయట పడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఇందుకు వైద్యారోగ్య శాఖతో పాటు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో ప్రజలకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కలుషిత నీటితో ముప్పు..

ముఖ్యంగా ఈ సీజన్‌లో కలుషిత నీటిని తాగడం ద్వారా రోగాలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది. కలుషిత నీటితో అతిసార, కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు వ్యాపిస్తాయి. దోమలతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. వీటిని అరికట్టడానికి స్వచ్ఛమైన నీటిని తాగాలి. అవసరమైతే వేడిచేసి వడపోసిన నీటిని తాగాలి. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న తాగునీటి ట్యాంకులను వర్షాకాలంలో నెలకొకసారి క్లోరిన్‌ను కలిపి తప్పనిసరిగా శుభ్రం చేయాలి. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి. డ్రెయినేజీలను శుభ్రం చేస్తూ మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

దోమలతో వ్యాపించే వ్యాధులు..

మలేరియా దోమకుట్టిన 14 రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. రోజు విడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒళ్లునొప్పులు ఉంటాయి. చలిజ్వరం, చెమటలు పట్టడం, కొన్నిసార్లు వాంతులు కావడం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. డెంగీ వస్తే ఆకస్మికంగా తీవ్రజ్వరం రావడం, కాళ్లు కదిలించలేని పరిస్థితి ఏర్పడడం, ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి, శరీరంపై దద్దుర్లు వస్తాయి. వాంతులు, వికారం, కొన్నిసార్లు రక్తంతో కూడిన మూత్ర విసర్జన, రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడల ఉంటుంది. లక్షణాలను బట్టి చికిత్స తీసుకోవాలి. అలాగే పందులను కుట్టిన దోమలు మనుషులను కుట్టడంతో మెదడువాపు వ్యాధి సంక్రమిస్తుంది. దీంతో పాటుగా చికెన్‌గున్యా కూడా దోమలు కుట్టడంతోనే వస్తుంది. కావున ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల వ్యాప్తిని అరికట్టాలని వైద్యసిబ్బంది సూచిస్తున్నారు. ఈ వ్యాధులు సోకితే ప్రజలు ఆందోళనకు గురికాకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెబుతున్నారు.

నీరు నిల్వలేకుండా చూసుకోవాలి



"సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. వర్షకాలం అయినందున ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి. కలుషితమైన నీరు, ఆహారాన్ని తీసుకోవద్దు. జ్వరం వస్తే ఆందోళన చెందకుండా రక్తపరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్స చేయించుకోవాలి. జ్వరాలన్ని డెంగీ కాదు ఆందోళన చెందకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

– డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి

రైతుల సంక్షేమానికి అనేక పథకాలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని అందుకే వారి అభివృద్ధి, సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు రైతు వేదికలో రైతులతో నిర్వహించిన రైతుయుద్ధ వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల బాధలు తెలిసిన వ్యక్తి రాష్ట్రానికి సీఎంగా ఉన్నందునే ఏ రైతు ఇబ్బంది పడొద్దని పెట్టుబడి సాయం కింద రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ అందిస్తున్నారని అన్నారు. పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అండగా నిలుస్తున్నారన్నారు. గత పాలకుల హయాంలో రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన 24 గంటల విద్యుత్ ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటలు ఇస్తామని రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, పాట్టా కిరణ్, అనంతు సైదయ్య, గంటా శ్రీనివాస్, పాపారావు, నాగేశ్వరరావు, మాధవరావు, అనంతరామయ్య ఉన్నారు.

పార్టీని వీడం.. ప్రస్తుత ఎమ్మెల్యేకు టికెటిస్తే మద్దతివ్వం

- బీఆర్‌ఎస్ నాయకులు శశిధర్‌రెడ్డి, ఎర్నేని బాబు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోదాడ : ఉద్యమ నేతలుగా పనిచేసిన తాము బీఆర్‌ఎస్ పార్టీలోనే తుదివరకు కొనసాగుతామని, తాను పార్టీ మారుతున్నట్లు కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పట్టణంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏర్నేనిబాబు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ పదవి లేకున్నా పార్టీ ఆదేశాలను పాటిస్తూ క్రమశిక్షణ గల నేతగా ఉన్నామన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబు మాట్లాడుతూ పార్టీ నేతలకు, కార్యకర్తలకు ప్రస్తుత ఎమ్మెల్యే కనీస మర్యాద ఇవ్వడం లేదని, ఆయనకు రానున్న ఎన్నికల్లో టికెట్ ఇస్తే మద్దతిచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తామంతా సమష్టిగా కృషి చేసి శశిధర్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకొని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు బొలిశెట్టి నాగేంద్రబాబు, రాయపూడి వెంకటనారాయణ, గుండపనేని నాగేశ్వరరావు, తిపిరిశెట్టి రాజు, సుంకర నాగయ్య, హసన్ అలీ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న డివిజనల్ అధికారి వెంకటకృష్ణయ్య

నేరేడుచర్ల : విద్యుత్ శాఖ ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో హుజూర్‌నగర్ డివిజనల్ అధికారి వెంకటకృష్ణయ్య హెచ్చరించారు. గురువారం నేరేడుచర్లలోని విద్యుత్ కార్యాలయంలో పాలకవీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల ఏఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్‌మెన్‌లు, జూనియర్ లైన్‌మెన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్టిజన్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభమైనందున విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే సమాచారం అందించిన వెంటనే పరిష్కరించాలన్నారు. ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగినా, విద్యుత్ తీగలు తెగినా గుర్తించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే రైతులు వెంటనే సిబ్బందికి తెలియజేయాలన్నారు. రైతులు సొంతంగా మరమ్మతులు చేసుకొని ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. గత ఏప్రిల్ నుంచి డివిజనల్ పరిధిలో రూ.60 లక్షల విద్యుత్ బకాయిలు పెరిగాయని, వేగవంతంగా వసూలు చేయాలన్నారు. సమావేశంలో ట్రాన్స్ ఏడీఈ సక్రునాయక్, ఏఈలు పందిరి శ్రీనివాస్, నగేష్ సిబ్బంది ఉన్నారు.

గాల్లోనే మరమ్మతులు



విద్యుత్ లైన్లను సరిచేస్తున్న అసిస్టెంట్ లైన్‌మెన్

నేరేడుచర్ల : మండలంలోని వైకుంఠాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల జానల దిన్నలో గాలివానతో విద్యుత్ వైర్లు తెగి ప్రమాదకరంగా కింద పడ్డాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, లైన్‌మెన్ మోహన్‌రెడ్డిలకు తెలుపగా వారు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. విద్యుత్ లైన్ మధ్యలో తెగిపోవడంతో అసిస్టెంట్ లైన్‌మెన్ శంకరాచారి గ్రామస్తుల సహకారంతో నిచ్చెన ఎక్కి గాల్లోనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

చట్టం ముందు అందరూ సమానమే

- సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్



మండల న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యామ్‌కుమార్

గరిడేపల్లి : చట్టం అనేది ఎవరికి చుట్టం కాదని, చట్టం ముందు అందరు సమానమేనని హుజూర్‌నగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రేగులగడ్డ తండాలో జరిగిన మండల న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. భూవివాదాలను చట్టప్రకారం శాశ్వత పరిష్కారం చేసుకోవాలన్నారు. మైనర్ బాలికలపై అత్యాచార యత్నానికి పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. మైనర్ బాలలకు వాహనాలు ఇస్తే వాహన యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం స్వతహాగా న్యాయవాదిని నియమించుకోలేని వారికి ఉచితంగా న్యాయ సలహాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, తహసీల్దార్ జి.కార్తీక్, సర్పంచ్ బాణోతు ఉష, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బానోతు రాములు, న్యాయవాదులు కాలువ శ్రీనివాస్‌రావు, ఎమ్మెస్ రాఘవరావు, వెంకటేశ్వర్లు, సురేష్, సైదానాయక్, శ్రీనునాయక్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీపీఓ యాదయ్య



నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం పరిశీలిస్తున్న డీపీఓ యాదయ్య

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీపీఓ ఎస్.యాదయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. హరితహారం మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఏపీఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమిని పేదలకు పంచాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



జెర్రిపోతులగూడెంలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో గల గ్రామ కంఠం భూమిని నిరుపేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురికాగ ఆ భూమిలో సీపీఐ నాయకులు ఎర్ర జెండాలు పాతారు. గురువారం ఆ భూమిని ఆయన పరిశీలించారు. అనంతనం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు గ్రామ కంఠం భూమిని పంచాలని కోరారు. నిరుపేదలకు భూమిని పంచేతంవరకు ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెమిడాల రాజు, నాయకులు కాంపాంటి వెంకటయ్య, కోటయ్య, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దుకాణం సీజ్

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఉస్మానియా మసీద్ షాపింగ్ కాంప్లెక్స్‌లో వివాదంలో ఉన్న 5వ నంబర్ దుకాణాన్ని గురువారం జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు సీజ్ చేశారు. తమ న్యాయమైన పోరాటానికి స్పందించి చర్యలు తీసుకున్న వక్ఫ్‌బోర్డు అధికారులకు ముస్లిమ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

గరిడేపల్లి మండలంలో వర్షం

గరిడేపల్లి : మండలంలో గురువారం వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి ముసురు పెట్టింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు.

బోర్డు ఏర్పాటుపై హర్షం

హుజూర్‌నగర్ : పట్టణంలోని పీర్ల కొట్టం పక్కన ఉన్న వాటర్ ట్యాంకు ఖాళీ స్థలంలో మున్సిపల్ అధికారులు గురువారం ఇది మున్సిపాలిటీ స్థలం ఆక్రమించిన వారు శిక్షకు అర్హులు అని బోర్డు ఏర్పాటు చేయడం పట్ల ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పీర్లకొట్టం పునరుద్ధరణకు విరాళం

పాలకవీడు : మండలంలోని జాన్‌పహడ్ గ్రామంలో పీర్ల కొట్టం పునరుద్ధరణకు స్థానిక డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వారు రూ.2.50 లక్షల విరాళం అందించారు. పనులు పూర్తయిన పీర్లకొట్టాన్ని ప్రారంభించినట్లు గురువారం పరిశ్రమ చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. సుబ్బారావు, సైనావలీ, సైదులు, బాబు, సందీప్, ఫయాజ్ పాల్గొన్నారు.

కూనంనేనిని కలిసిన వైఎస్సార్‌టీపీ నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో జరుగుతున్న సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులకు గురువారం హాజరైన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును వైఎస్సార్ టీపీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు కె.రాంరెడ్డి నాగుల్ మీరా తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.1.46 లక్షల విలువైన చెక్కులను బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కౌన్సిలర్లు ఉపేంద్ర సైదులు, ఎ.గంగరాజు, మాజీ కౌన్సిలర్ కిరణ్‌కుమార్, నాయకులు శరత్‌కుమార్, రాము, గురవయ్య, పుష్ప, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత ప్రజాప్రతినిధులను అవమానించడం తగదు

నడిగూడెం : దళిత ప్రజాప్రతినిధులను అవమానించడం తగదని మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషయ్య గురువారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ నెల 19న రత్నవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.37లక్షల వ్యయంతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి ఉప సర్పంచ్ మొలుగూరి ఉపేందర్‌ను ఆహ్వానించకపోవడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలి

మేళ్లచెరువు : మండలంలో హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఏపీఓ శైలజ ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని హేమ్లాతండాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యాక్రమన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. మండలంలో లక్షా 54 వేల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఇప్పటి వరకు 60 వేల 250 మొక్కలు నాటినట్లు తెలిపారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



మఠంపల్లిలో భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

కోదాడరూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జీపీ కార్మికులకు వర్షంలోనే వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న వేతనాన్నే జీపీ కార్మికులకు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఏపూరి రాజుమాదిగ, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, సత్యరాజ్, రామ్‌కుమార్, రాధాకృష్ణ, ముత్తయ్య, లింగయ్య, కొండలు, కరీం, రామారావు, సైదులు, బాబు, తదితరులు ఉన్నారు.

చిలుకూరు : గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న తమను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేసున్న సమ్మె గురువారం కొనసాగింది. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, జీపీ కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, షేక్ జాకీర్‌హుస్సేన్, వడ్రాణపు తిరపయ్య, పట్టపాక నాగేశ్వరరావు, దానియా, సైదయ్య, నాగేంద్రబాబు, శ్రీను పాల్గొన్నారు.

డీపీఓకు పంచాయతీ కార్మికుల వినతి

నడిగూడెం : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో డీపీఓ యాదయ్యకు గ్రామ పంచాయతీ కార్మికుల వినతిపత్రం అందజేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. 11వ పీఆర్సీ ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడికి రూ.19, 500లు వేతనం చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు చిమట నాగరాజు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్ కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన గురువారం నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ హుసన్‌మియా, కార్మికులు వీరారెడ్డి, రవి, మైసయ్య, కాశయ్య, యల్లమ్మ, రత్నం తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

మఠంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు గురువారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సర్వీసులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, ఎం.మైసయ్య, పిచ్చయ్య, గురువారెడ్డి, దేవదానం, సుశీల, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

గరిడేపల్లి : ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలని తహసీల్దార్ జి.కార్తీక్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు ఓట్లు ఉంటే ఒకటి తొలగించాలన్నారు. మరణించిన వారి పేర్లు ఉంటే ఓటరు జాబితాల నుంచి తొలగించాలన్నారు. బీఎల్‌ఓలు ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఫామ్ 6, 7, 8 లాంటి వాటిపై బీఎల్‌ఓలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రైనర్ సుధా, డిప్యూటీ తహసీల్దార్ లావణ్య, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు ఉన్నారు.

బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

పాలకవీడు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్‌ఓలకు అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాత ఓటర్ల జాబితా రూపకల్పనలో బాధ్యతలు, విధులతో పాటు ఆగస్టు, అక్టోబర్ నెలల్లో జరిగే ప్రత్యేక ఓటర్ల జాబితా నమోదు తదితర అంశాల్లో శిక్షణ అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కమలాకర్, స్రవంతి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ముమ్మరంగా హరితహారం మొక్కల పంపిణీ

మఠంపల్లి : తొమ్మిదవ విడత హరితహారంలో భాగంగా మండలంలో ఇంటింటికి మొక్కల పంపిణీ ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు ఎంపీడీఓ మామిడి జానకిరాములు తెలిపారు. గురువారం మండలంలోని పాతదొనబండతండా, కొత్తతండా, లాలితండా, పెదవీడు తదితర గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాలను పరిశీలించి మాట్లాడారు. ఎంపీఓ ఆంజనేయులు, సర్పంచ్‌లు పాండునాయక్, సుజాతాసక్రు, బోడి రమేష్, సయ్యద్‌బీబీకుతుబ్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, నరేష్ ఎఫ్ఏ బిచ్చునాయక్, పీక్లానాయక్, వార్డుసభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ వద్ద నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

గరిడేపల్లి : బీజేపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పోరుబాటలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్, బాట సింగారం ప్రాంతంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బీజేపీ అధినాయకత్వం పిలుపుతో తరలివెళ్లేందుకు సిద్ధమైన బీజేపీ నాయకులు, కార్యకర్తలను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ కౌన్సిలర్ పొలిశెట్టి అంజయ్య, నాయకులు బెల్లంకొండ ఉపేందర్, బొమ్మ బాలకృష్ణ, రామినేని కృష్ణయ్య, సోమయ్య, శ్రీరాములు, రమేష్ ఉన్నారు.

అరెస్టులతో ప్రభుత్వంపై పోరాటాన్ని ఆపలేరు

కోదాడరూరల్ : డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్‌తో ప్రభుత్వంపై పోరాటాన్ని అపలేరని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరగాని రాధాకృష్ణ అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు బాటసింగారంలో డబుల్ బెడూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్తున్న ఆ పార్టీ నాయకులను పట్టణ, రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో గాదరి పుల్లారావు, శ్రీరామ్, యరబోయిన శ్రీను, మట్టయ్య ఉన్నారు.

హుజూర్‌నగర్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ శివారు బాటసింగారంలో గల డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్లకుండా హుజూర్‌నగర్‌లో బీజేపీ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వారిని వదిలి పెట్టారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, నాయకులు అంబాల నరేష్, గుండా గోపి, వల్లపుదాస్ గోపి, సతీష్, సోమరాజు, వెంకటేశ్వర్లు, శివ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..

చిలుకూరు : బీజేపీ తలపెట్టిన పోరుబాటకు స్థానిక బీజేపీ నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. బీజేపీ మండల అధ్యక్షుడు మోదుగు కృష్ణారెడ్డి, నాయకులు శ్రీను, భూషయ్య తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్లకుండా బీజేపీ నాయకులు, కార్యకర్తలను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్, నాయకులు తాళ్లూరి రమేష్‌నాయుడు, రామ్మూర్తి, నరేందర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

మోతె : డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్లకుండా మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి మోతె పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఉప్పుల రామచంద్రయ్య, బొంత వెంకటేశ్వర్లు, చారి, తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు : బాటసింగారంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్లకుండా మండలంలోని బీజేపీ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో విజయ భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, లాజర్, శ్రీను, శ్రీనివాస్‌నాయుడు తదితరులు ఉన్నారు.